క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వెంకటాపురం(కె) : సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంకటాపురం జెడ్పీటీసీ పాయం రమణ బుధవారం ప్రారంభించారు. మండల పరిధిలోని వీరాపురం, నేలారిపేట, బీసీ మర్రిగూడెం, బెస్తగూడెం గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. సర్పంచ్‌లు సూరిబాబు, సత్యవతి, లాలీబాబు, బాలసాని మధు, తదితరులు ఉన్నారు.

వాజేడు మండలంలో..



వాజేడు : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, సర్పంచ్‌లు బుల్లేశ్వరావు, నరేష్ ప్రారంభించారు. వాజేడు మండలానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ రూ.1.50 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు వారు తెలిపారు. జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, సర్పంచ్ తెల్లం బుల్లేశ్వరావు శంకుస్థాపన చేశారు.

చెక్కుల పంపిణీ

ఏటూరునాగారం : పేద గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ పీఓ అంకిత్ బుధవారం ట్రైబల్ వెల్ఫేర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను తన కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఆకుల వారి ఘణపురం ప్రాంతానికి చెందిన బీర్ల నాగమణి ఇటీవల పాముకాటుతో మరణించగా తన భర్త మల్లయ్య అభ్యర్థన మేరకు పదిహేను వేల రూపాయల చెక్కును అందించారు. ములుగు మండలం పందికుంట గ్రామానికి చెందిన భూక్య మహేశ్వరి అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆమెకు పీఓ పదివేల రూపాయల చెక్కును అందించారు.

ప్రమోషన్‌లు లేని బదిలీ వద్దు

ములుగు రూరల్ : ప్రమోషన్‌లు లేని బదిలీలు మాకొద్దని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వైనాల స్వామి, ప్రధాన కార్యదర్శి రమేష్ బుధవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్జీటీ ఉపాధ్యాయులకు రావల్సిన పదోన్నతుల షెడ్యూల్ కొనసాగించకుండా కేవలం బదిలీలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జీఓ 5 ప్రకారం ఎస్జీటీ ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రమోషన్‌లు ఇవ్వకుండా బదిలీల జీఓను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హెచ్‌ఎంకు సన్మానం

ఏటూరునాగారం : మండలంలోని రామన్నగూడెం స్కూల్ కాంప్లెక్స్‌కు ఇటీవల పీజీ హెచ్‌ఎంగా వచ్చిన కొయ్యడ మల్లయ్యను తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రామన్నగూడెం జెడ్పీఎస్ఎస్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ అహ్మద్, ఆర్ఎన్ స్వామి, పర్వతాల సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, శ్యాంసుందర్, రమాదేవి, హేమలత పాల్గొన్నారు.

వైద్యశిబిరం



వెంకటాపురం(ఎం) : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. బుధవారం మండలంలోని జవహర్‌నగర్, నల్లగుంట, లక్ష్మీదేవిపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 262 మంది రోగులను పరీక్షించి 46 మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో వైద్యులు సంఘమిత్ర, లోకప్రియ, చందన, సీహెచ్‌ఓ సదానందం, ఏఎన్ఎంలు అనురాధ, స్వర్ణలత, వజ్ర, శోభారాణి, ఫాతిమా పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

వాజేడు : మండల పరిధిలోని మొరుమూరు గ్రామంలో బుధవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ఏటూరునాగారం : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా సామగ్రి (కిట్లు) అందజేస్తోందని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తి, సర్పంచ్‌లకు క్రీడా కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీటీసీలు కోట నర్సింహులు, గుడ్ల శ్రీలత, జాడి లక్ష్మినారాయణ, కుమ్మరి స్వప్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఏజెన్సీ మట్టిలో మాణిక్యాలు

- ఎమ్మెల్యే సీతక్క
- ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు



ఏటూరునాగారం: తాడ్వాయి ఖోఖో జట్టుతో ఎమ్మెల్యే సీతక్క, పీడీలు, పీఈటీలు

ఏటూరునాగారం : ఏజెన్సీ ప్రాంతంలో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్తున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడాకారులను ఆమె కలుసుకొని మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. క్రీడలను గొప్పగా నిర్వహించినందుకు పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

క్రీడ నైపుణ్యాలను అలవర్చుకోవాలి : ఎస్సై కృష్ణప్రసాద్

చదువుకునే విద్యార్థులు క్రీడ నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఎస్సై కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి ముగింపు క్రీడలకు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు చురుకుదనం వస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. పోలీసుశాఖలో ఉద్యోగాలు పొందేందుకు తమ వంతు సాయం అందజేస్తామన్నారు. క్రీడాకారులు, ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. సన్మార్గంలో నడిచి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏఎంఓ బద్దం సుదర్శన్‌రెడ్డి, కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ క్రీడా జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, హెడ్మాస్టర్లు వాసం వరప్రసాద్, మల్లయ్య, ఐటీడీఏ స్పోర్ట్స్‌ఆఫీసర్ ఆదినారాయణ, పీడీలు, పీఈటీలు స్వరూప, రమేష్, వెంకన్న, శ్రీనివాస్, బాలరాజు, రవి, మల్లయ్య, వేణు, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకుడు పోగుల లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

మంగపేట : క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థి దశలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఎస్సై గోదరి రవికుమార్ అన్నారు. మండలంలోని తిమ్మంపేటలో ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించి మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభను కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన బుధవారం స్థానిక పోలీస్ సేషన్‌లో అభినందించారు. అనంతరం టీ షర్టులను అందజేశారు.



టీషర్టులు పంపిణీ చేసి అభినందిస్తున్న ఎస్సై

సైబర్ నేరాలపై అవగాహన

ప్రస్తుత సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రజల్లో అవగాహన ముఖ్యమని ఎస్సై రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాల నియంత్రణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు అన్ని వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్నారన్నారు. వాటిలో ఓటీపీ, ఉద్యోగ అవకాశాలు, లోన్ యాప్, సోషల్‌మీడియా తదితర వాటిద్వారా జరుగుతున్నాయన్నారు. వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. తోటి వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.



కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు



ఖోఖో ఆడుతున్న వెంకటాపురం(ఎం), వాజేడు జట్లు



విజేతలకు బహుమతి అందజేస్తున్న అధికారులు

అధికారంలోకి రాగానే 'ఆరు గ్యారంటీ'లు



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ములుగు రూరల్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని జిల్లా మహిళా కార్యదర్శి సూదిరెడ్డి జయమ్మ అన్నారు. ఈ మేరకు బుధవారం గోవిందరావుపేట మండలకేంద్రంలోని తారకరామ కాలనీలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించి నిర్మాణానికి రూ.5లక్షలు, రూ. 500లకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం, ఉన్నత చదువులకు విద్యార్థులకు రూ. 5లక్షల ఉచిత సదుపాయం, గృహజ్యోతి పథకం ద్వారా మహిళలకు రూ. 2,500 చెల్లిస్తామని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో గోపిదాసు వజ్రమ్మ, ప్రమీల, మణి, లక్ష్మి, దేవమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

15శాతం ఐఆర్ ఇవ్వాలని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు



ఏపీఓకు వినతిపత్రం ఇస్తున్న బాధ్యులు

ఏటూరునాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రకటించిన 5శాతం మధ్యంతర భృతిని రద్దు చేసి 15 శాతం ఐఆర్ ఇవ్వాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతిని చాలా తక్కువగా 5శాతం ప్రకటిస్తూ జీఓ విడుదల చేశారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా కనీసం 15శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఓ వసంతరావుకు అందజేశారు. కొక్కెర రమేష్, నల్లబోయిన కోటయ్య, జబ్బ రవి, నల్లెబోయిన సమ్మయ్య, పూనెం వరలక్ష్మి, ఎట్టి సారయ్య, అన్నవరం వెంకటేశ్వర్లు, కొమరం మాధవరావు, కంటెం రవి, ఎల్లయ్య, రాంచందర్, గంగయ్య, వాసం సారంగపాణి, సున్నం బుచ్చయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులను, పెన్షనర్లను అవమానిస్తున్న ప్రభుత్వం

వెంకటాపురం(ఎం) : ఉద్యోగులకు, పెన్షనర్లకు 5 శాతం మధ్యంతర భృతి ఇవ్వడం భిక్షం వేసినట్లుగా ఉందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంధె జగన్నాథం, ప్రధాన కార్యదర్శి తంగెళ్లపల్లి రాజయ్య ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. 20 నుంచి 30 శాతం భృతి ఇవ్వాల్సి ఉండగా 5 శాతం భృతిని ప్రభుత్వం ప్రకటించడం ఉద్యోగులను, పెన్షనర్లను అవమానించడమేనని అన్నారు. గత పీఆర్‌సీతో 31 నెలలు నష్టపోయామని, జూలై నుంచి ఇవ్వాల్సిన డీఏ ఇప్పటివరకు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం ములుగు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఉద్యోగులు, పెన్షనర్లు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

'బీఆర్ఎస్ మోసపూరిత హామీలు'

ఎస్ఎస్ తాడ్వాయి : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మోసపూరిత హామీలిస్తూ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని బీజేవైఎస్ జిల్లా కార్యదర్శి ఆళ్లకుంట చిన్న ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలనే బీసీ బంధు, దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కానీ అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీలో పనిచేసే నాయకులు, కార్యకర్తలకే ఈ పథకాలను మంజూరు చేశారని ఆరోపించారు. సంక్షేమ పథకాలు పేద ప్రజలకా లేక బీఆర్ఎస్ నాయకులకా అని ప్రశ్నించారు. పార్టీలోని కార్యకర్తలకు ఒక్కొక్కరికి గృహలక్ష్మి, దళితబంధు పథకాలు మంజూరు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

దళితబంధు, గృహలక్ష్మి జాబితా రద్దు చేయాలి



వెంకటాపురం(ఎం) : మండలంలో దళితబంధు, గృహలక్ష్మి పథకాలను అనర్హులకు కేటాయించారని ఆరోపిస్తూ జాబితాను రద్దు చేసి అర్హులైన పేదలను ఎంపిక చేయాలని మాదిగ యువసేన ఆధ్వర్యంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాదిగ యువసేన జిల్లా ఇన్‌చార్జ్ కాడపాక శ్యాం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ లీడర్లకు, కార్యకర్తలకు మాత్రమే దళితబంధు, గృహలక్ష్మి పథకాలలో ఎంపిక చేశారని విమర్శించారు. నాయకులు దొమ్మటి రమేష్, గడ్డమీది ఆశోక్, వేల్పుల అనిల్, శ్రీకాంత్, రాజు, అరుణ, సారక్క, రత్న తదితరులు పాల్గొన్నారు.

'గ్రామసభ' అడ్డగింత



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని నార్లాపూర్ గ్రామ పంచాయతీలో బుధవారం ఏర్పాటు చేసిన పెసా గ్రామసభను కాంగ్రెస్ నాయకులు అడుకున్నారు. గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు పథకాలకు లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయకుండా ఇష్టారీతిన అనర్హులను ఎంపిక చేశారని గ్రామసభను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. గ్రామంలో స్థానికేతర లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రకటించారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు గృహలక్ష్మి, దళితబంధు జాబితాను రద్దు చేసి గ్రామసభ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తాండాల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మొక్క శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఏనుగంటి రామయ్య, ఇప్ప నాగేశ్వర్‌రావు, జీడి రాజు, గడ్డమీది సురేష్, మాచర్ల సతీష్, సంజీవరెడ్డి, శ్రావణ్, భద్రమ్మలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



వెంకటాపురం(కె) : బతుకమ్మ చీరలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



ఏటూరునాగారంలో..



కన్నాయిగూడెంలో.. తహసీల్దార్ సలీం

వెంకటాపురం(కె) : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జెడ్పీటీసీ పాయ రమణ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అరవిందరెడ్డి, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ మహేందర్, ఎంపీడీఓ అడ్డూరి బాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం : బతుకమ్మ చీరను మహిళలు వినియోగించుకోవాలని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆవరణలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను ఆయా గ్రామాల మహిళలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. రేషన్ షాపుల వారీగా మహిళలకు బతుకమ్మ చీరలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఎంపీటీసీలు కోట నర్సింహులు, జాడి లక్ష్మినారాయణ, కుమ్మరి స్వప్న, గుడ్ల శ్రీలత, మండల కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ ఉమారాణి, నితీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలంలోని గూర్రేవుల రేషన్ షాపులో బతుకమ్మ చీరలను మహిళలకు తహసీల్దార్ ఎండీ.సలీం అందజేశారు. అన్ని రేషన్ షాపుల్లో తెల్లరేషన్ కార్డు ఉండి 18ఏళ్లు నిండిన మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణిచంద్ర, రాంసింగ్, గణేష్, సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, ఆలం రాంబాబు, సత్యనారాయణ, నిర్మల పాల్గొన్నారు.

సమాచారం లేకుండానే చీరల పంపిణీ

మంగపేట : ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగ కానుక చీరల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు వాడగూడెంలో బుధవారం రహస్యంగా నిర్వహించడం మండలంలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వ నిబంధనల మేరకు ముందస్తు సమాచారం ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిన అధికారులు ఎవరికి సమాచారం తెలియకుండా వాడగూడెంలో చీరల పంపిణీతో పాటు క్రీడా పరికరాల కిట్ల పంపిణీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ వీరస్వామి, మండల స్పెషలాఫీసర్ తుల రవి, పాటు డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూపరాణి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్, ఎంపీఓ మమత తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారికంగా నిర్వహించే కార్యక్రమంపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, అధికారలపై వచ్చే ఆరోపణలకు నిజమనే ఆజ్యం పోస్తున్నాయి.

'ఆశా'ల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్
- నిరవధిక సమ్మెలో భాగంగా భిక్షాటన



ఏటూరునాగారం : ఎస్సై కృష్ణప్రసాద్ వద్ద భిక్షాటన చేస్తున్న ఆశ కార్యకర్తలు

ఏటూరునాగారం : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరింది. దీంతో ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్, ఐటీడీఏ, షాపుల వద్ద ఆశ కార్యకర్తలు భిక్షాటన చేశారు. భిక్షాటనలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ మాట్లాడారు. పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం ఆశ కార్యకర్తలపై ఎందుకు కనికరం చూపడం లేదో తెలపాలన్నారు. ఆశ వర్కర్లకు ఎంత పని భారం పెరిగిన లెక్కచేయకుండా పగలు, రాత్రి తేడా లేకుండా గ్రామాల్లో తిరుగుతూ మహిళలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదన్నారు. పేదల కోసం పాటుపడుతున్న ఆశ కార్యకర్తల జీవితాలను నీరుగారుస్తుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆశవర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు, ఇతర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించబోమని దావూద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అరుణ, స్వరూప, సుమలత, భాగ్యలక్ష్మి, భవాని, శారద, రాణి, సరిత, వనజ పాల్గొన్నారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : ఆశ కార్యకర్తల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఆశకార్యకర్తలు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని అధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద ఆశ వర్కర్లు భిక్షాటన చేసి తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల నాయకురాలు ఆర్కే పాప మాట్లాడుతూ.. తాము గ్రామంలో అన్ని విధాలుగా ప్రజలకు సేవలు చేస్తున్నామన్నారు. తమకు ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాజేశ్వరి, రమాదేవి, లక్ష్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): భిక్షాటన చేస్తున్న ఆశ వర్కర్లు



కన్నాయిగూడెంలో..

వెంకటాపురం(కె): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో అంబేడ్కర్ సెంటర్‌లో ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె బుధవారంకు పదోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మండల కేంద్రంలోని ప్రతి షాపునకు వెళ్లి భిక్షాటన చేస్తూ ప్రభుత్వంపై నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కట్ల నర్సింహాచారి, ఆశ వర్కర్ల నాయకులు రాధ, ఉష, పూర్ణ, మంగవేణి, తదితరులు ఉన్నారు.

భూ పత్రాల అందజేత



సర్పంచ్‌కు పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్

ఏటూరునాగారం : అభివృద్ధి చెందుతున్న ఏటూరునాగారం గ్రామంలో ఇప్పటి వరకు అటవీశాఖ ఆధీనంలో ఉన్న రెవెన్యూ భూమిని తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ కుమార్ బుధవారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ ఈసం రామ్మూర్తికి భూమి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద అటవీశాఖ ఆధీనంలో ఉన్న సెంట్రల్ నర్సరీకి చెందిన 5.7 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ శాఖ ద్వారా గ్రామ పంచాయతీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ స్థలంలో మోడ్రన్ గ్రామ పంచాయతీ, ఈజీఎస్ ద్వారా మోడ్రన్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కూరగాయల సంత, ఇతర అవసరాల కోసం ఉపయోగిస్తామన్నారు. అలాగే చిల్డ్రన్ పార్క్ కూడా తొలగించాల్సి ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో నగర పంచాయతీ, మున్సిపాలిటీ అయినా కూడా గ్రామ సచివాలయం సరిపోయే విధంగా నూతన హంగులతో నిర్మించడానికి పక్కా ప్రణాళికను చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, జీసీ సిబ్బంది రవీందర్, వెంకన్న, దయాకర్, సీనియర్ అసిస్టెంట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఎస్ఎస్ తాడ్వాయి : ఓట్ల కోసం మభ్యపెడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్‌ముదిరాజ్, ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, సర్పంచ్ రేగ కళ్యాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కామారం గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిగుంపునకు చెందిన బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో ప్రజలకు చేసింది ఏం లేదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, జిల్లా నాయకుడు అరెం లచ్చుపటేల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల తిరుపతి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న, నాయకులు సూర్యనారాయణ, కొర్నబెల్లి వీరేశం, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

బొడ్డెమ్మ ఆడి వంట కార్మికుల నిరసన



ములుగు : జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో బొడ్డెమ్మ ఆడుతూ వంట కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సామల రమ మాట్లాడుతూ గత 14 రోజులుగా వంట కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఇప్పటికి స్పందించకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, జేరిపోతుల పైడిబాబు, ముత్యాలరాజు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, రాధ, ఉమాదేవి, లక్ష్మి, స్వరూప, కమల, రవీంద్ర, సరిత, రాణి, రజిత, పుష్ప ,లక్ష్మి, ప్రమీల, పోచమ్మ , బుల్లెమ్మ, గుంప్లీ,తదితరులు పాల్గొన్నారు.